T.P

# அரசினர் கீழ்த்திசைச் சுவடிகள் நூலகப் பருவ இதழ்

தொகுதி - 24

# BULLETIN OF THE GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY

## VOLUME - 24

General Editor
**Natana. Kasinathan** M.A.,
Director
Department of Archaeology
Chennai - 113

Curator
DR. **S. Soundarapandian** M.A., M.A.,

**Government Oriental Manuscripts Library, Chennai - 5.**

**1997**

# அரசினர் கீழ்த்திசைச் சுவடிகள் நூலகப் பருவ இதழ்

தொகுதி - 24

# BULLETIN OF THE GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY

**VOLUME - 24**


General Editor
**Natana. Kasinathan** M.A.,
Director
Department of Archaeology
Chennai - 113

Curator
DR. **S. Soundarapandian** M.A., M.A.,



**Government Oriental Manuscripts Library, Chennai - 5.**

**1997**

Published Under the Authority of the
Government of Tamilnadu

© G.O.M.L.

**Subscription : Rs. 48**

*Printed at :* **C. C. P. W. Ltd., Chennai -2**

# GOLDEN THRESHOLD

This 24th volume of the prestigious Government Oriental Manuscripts Library stands majestic with five scintillating works edited from manuscripts preserved at G.O.M.L. since 1869.

The first article Vannak Kuzhippu, edited from palmleaf by myself recounts some unique features of the literary genre called Vannam of Tamil origin.

The second work here is Manmathan Alankaram, an interesting type in Tamil literature, highlights on the various facets of Manmatha, an essential character in all Indian literati. This has also been edited by the curator.

The third piece Akkamahadevi Charitra, a continuation work, edited by T. Sridharamurthy, my Telugu Guru, sketches the historical events around 12th century A.D. in Yakshagana mode. This is a continuation work of the previous bulletin vol. 23. Selvi P. Jeyamma, Telugu pandit, G.O.M.L. has corrected the proof for publication.

The fourth one Dhath Vartha Vadartha purports on Sanskrit subjects and predicates. in prose style; Author of this book Acalopadhyaya lived in 18th century A.D. This article has been edited by Mrs. S. Lalitha, Sanskrit Pandit, G.O.M.L.

The fifth treatise Inscriptions in Mosques throws light on inscriptions found in mosques and tombs of South India. These texts had been collected by Colin Mackenzie (1754-1821). This piece has been edited by Dr. A. Zaibunissa, Urdu Pandit, G.O.M.L.

So, undoubtedly, this volume on your hand will be lauded by the world of scholars.

My sincere thanks are due to Thiru Natana. Kasinathan, M.A., Director of Archaeology, for his fillip.

**Dr. S. Soundarapandian,**
M.A., (Tamil), M.A.,(Eng) B.Ed., Dip. Skt., Ph.D.,
**Curator, G.O.M.L.**

## TABLE OF CONTENTS


| | | | |
|---|---|---|---|
| 1. | Golden Threshold | ... | 1 |
| 2. | Vannak Kuzhippu | ... | 3 - 4 |
| 3. | Alankara Nul | ... | 5 - 12 |
| 4. | Akkamahadevi Charitra II | ... | 13 -45 |
| 5. | Dhath Vartha Vadartha | ... | 46 - 50 |
| 6. | Inscriptions in Mosques | ... | 51 - 84 |

# வண்ணக் குழிப்பு

- முனைவர் சு. சௌந்தரபாண்டியன்

அ.கீ.சு. நூலகத்தில் ஆர். 8725 என்ற எண்ணில் வண்ணநூல் என்றொரு ஓலைச்சுவடி இருக்கிறது; உண்மையில், வண்ணநூல் ஒன்றின் தொடக்க ஏடு மட்டுமே உள்ளது; வண்ணநூல் என்றொரு நூல் எழுதப்பட்டு மறைந்துள்ளது; வேறு எங்கும் இப்பெயரில் ஓலையில் இருப்பதாகத் தெரியவில்லை. இருப்பினும், தமிழில் மிக அரிதான வண்ணம் குறித்து, அந்த ஒரு ஏட்டில் இருப்பதையும் பதிப்பித்து வழங்க வேண்டும் என்ற அவாவுடன், இது வெளியிடப்படுகிறது. வண்ணக்குழிப்பு, கலை ஆகியன பற்றிய சில செய்திகளை மட்டும் இந்த ஏடு கொண்டுள்ளது; வினா விடை முறையில் அமைந்துள்ளது. வண்ணநூல் என்ற அந்த மறைந்த நூலை இயற்றிய புலவர் பெயரையும் அறியக்கூடவில்லை.

## வண்ணக் குழிப்பு

**வண்ணங்கள்**

வண்ணம், வண்ணவிருத்தம், இன்னும் இந்தச் சந்தப் பாவினங்களில் யேதாகிலும் பாட முண்டுமா?

**ஆம்! பாடமுண்டு. பாடஞ் செய்விச்சிருக்கிறோம்.**

**வண்ணத்தில் எத்தனை குழிப்பு?**

**தத்தக் குழிப்பு 1**
**தந்தக் குழிப்பு 1**
**தய்யக் குழிப்பு**
**தனனக் குழிப்பு 1**

**- இந்தப்படி 4 வகைப்படும்.**

**இந்த வண்ணம் எத்தனை கலையாய் முடியும்?**

**அது ஓரே கலைக்கு எட்டு விதமாய் முடியும் !**

முதற்கலைக்கு எத்தனை தொடையாய் முடியும் ?

மூன்று தொடையாய் முடியும் !

முதற்கலை, இரண்டாங்கலை, மூன்றாங்கலை, நாலாங்கலை யாரைப்பாடுகிறது ?

முதற்கலை, தெய்வங்காப்பு;

இரண்டாம்கலை, வீர தத்துவம்;

மூன்றாங்கலை, உதாரம்;

நாலாங்கலை, நாட்டுச்சிறப்பு; மற்ற அய்ந்தாங்கலை முதல் யெட்டாங்கலை வரைக்கும் 400 துறை மார்க்கமாய்ப் பாடுகிறதுண்டு. ஆனால், இந்த வண்ணத்துக்கு அர்த்தஞ் செய்வீர்களா ? என்ற மாத்திரம், "எங்கள் தேசிகராகிய அய்யரவர்கள் கடாட்சத்தினாலே அர்த்தஞ் செய்கிறோம்!".

தெரிந்தால், சொல்லலாமே!

ஆம்! நாம் சொல்லுகிறோம்; கல்விகளைக் கற்ற கல்விமான்கள், நான் சிறுபிள்ளை சொல்லப்பட்ட மொழியில், என்ன குற்ற மிருந்தாலும் பொறுத்துக்கொள்ளவேணும்.

# அலங்கார நூல்

## பதிப்புரை

இதுவரை அச்சில் வெளிவராத மன்மதன் அலங்காரம் எனும் இந் நூல், சென்னை அரசினர் கீழ்த்திசைச் சுவடிகள் நூலகத்தில் R4311 என்ற எண்ணின் கீழ்ப் பாதுகாக்கப்பெற்று வரும் ஓலைச் சுவடியாகும்.

**இந்நூல் 16 பாக்களைக் கொண்டு இலங்குகிறது.**

கதையின்றி, மாந்தரின்றி, மன்மதன் இயல்புகளையும், தோற்றத்தையும், அவனால் ஏற்படும் தாக்கங்களையும் சுருங்கப் பட்டியல் போட்டு விவரிக்கும் நூல் இது.

மன்மதன் கிளிக்குதிரை ஏறும்போதும், சேனைகளைக் கண்ணுறும் போதும், உடைவாள் உருவும் போதும், பெண்டிர்க்கு ஏற்படும் விளைவுகளைக் குறிப்பிடுவது இந்நூலின் தனிச்சிறப்பு.

வாமந, பாகவத, விஷ்ணு, கந்த புராணங்களில் மன்மதன் பற்றிய கதைகளைக் காணலாம்.

தேவர்களின் சாபத்துக்கு அஞ்சி, சிவன் சாபத்தில் படினும் மீட்சியுண்டு எனக் கருதிச் சிவன் மீது அம்பெய்ததாகவும், சினந்த சிவன் எரித்ததாகவும் ஒரு கதை கூறுப. 'காமன் பண்டிகை' என்று தமிழகத்தில் இன்றும் இக்கதையைச் சுவைபடக் கூறி மகிழ்வர்.

ஆங்கில இலக்கியத்தில் குறிக்கப்பெறும் காதற் கடவுளாம் க்யூபிட் (Cubid), இம் மன்மதனோடு ஒப்பிடத் தக்கவன்.

இங்கு பதிப்பிக்கப் பெறும் மன்மதன் அலங்கார நூலை இயற்றிய பேரொசானின் பெயர் முதலியன அறியக் கூடவில்லை.

வண்டமிழ் இலக்கியத்துப் பரக்கவரும் மன்மதனின் செயல்பாடுகளைச் சுருங்கத் தொகுத்தளிக்கும் நூல் தமிழ் இலக்கிய வரலாற்றில் தனித்த இடம் பெறும் என்பதில் ஐயமில்லை.

**- முனைவர் சு. சௌந்தரபாண்டியன்,**

எம்.ஏ.(தமிழ்), எம்.ஏ.(ஆங்கிலம்), பி.எட்., டிப்.வ.மொ., பிஎச்.டி.,

காப்பாட்சியர்.

# மன்மதன் அலங்காரம்

அவயவமின் னார்க ளனங்கன் தொழிலுக்
குவமான சங்கிரக மோதக் - கவுளடிக்கட்
சிந்து மதவரிவிற் செங்கட் புகர்வதனத்
தைந்துகரத் தன்காவ லாம்

கவுள் - கன்னம்

மன்மதனுடைய இரத கெசதுரக பதாதி
படைவீடு முரசு கொடி
எக்காளம் குடை இவற்றின்
**இலக்கணம் கூறல்**

இரதம் வசந்தம் மதயானை
இரவாம் பூவை பசுங்கிள்ளை
புரவி படைமங் கையர்வாசம்
பொலியு மிணர்மென் பூஞ்சோலை

பரவு படைவீ டாமுரசு
பரந்த கடலாங் கொடிமகரம்
முரவு மன்றில் அவன்காளம்
உயர்வெண் குடையும் அனங்கனுக்கே

அவன் குடைக்காம்புக்கும் அவன் சயனத்துக்கும்
அவன் கல்யாணத்துக்கும் அவன் கேடகத்துக்கும்
அவன் சின்ன வாத்தியத்துக்கும்
அவன் தேர் வண்டிலுக்கும்
அவன் வத்திரத்துக்கும்
அவன் கையம்புக்கும்
**இலக்கணம் கூறல்**

சொன்ன குடைக்கான மதிக்கிரணஞ்
சுரிமென் குழலார் முகசயனம்
முன்னும் வதுவை யவன்பரிசை
யோங்கித் தளிர்க்கும் வெருகிலையாஞ்

சின்ன மிசைபூங் குயில்விளம்பும்
　　தேரி னுருள்சந் தனச்சாணை
என்ன நறுமாந் தளிர்ப்பட்ட
　　எழிற்கைச் சரமா துளம்பூவே (2)

1. காளம் - எக்காளம்; ஓர் ஊதுகுழல்
2. பரிசை - கேடயம்; வதுவை - திருமணம்

<u>அவன் மார்பிலே யணியப்பட்ட மாலைக்கும்
அவன் சாய்மரைக்கும் அவன் காளாஞ்சிக்கும்
அவன் திருநாளுக்கும் அவன் உடைவாளுக்கும்</u>
**<u>இலக்கணங் கூறல்</u>**

வெல்லும் மதவேள் மார்பினிலே
　　விளங்கு மாலை யிலஞ்சிமஞ்சள்
புல்லும் கமுகின் நறும்பாளை
　　பொற்பாய் இரட்டும் சாமரையாஞ்
செல்லும் வன்கா ளாஞ்சிமலர்
　　செண்பக முமல் லிகைப்பூவும்

எல்லும் வேனில் அவன்திருநாள்
　　உடைவாள் ஓலைப் பூவாமே (3)

<u>அவன் குதிரையின் கல்லணைக்கும் கடிவாளத்துக்கும்
கன்னல் சல்லிக்கும், அவன் சரீரத்தில்
அணியப்பட்ட கவசத்துக்கும், அவன் பக்கல்
நீங்காதிருக்கும் தோழனுக்கும், அவன் தேர்ப்பாகனுக்கும்</u>
**<u>இலக்கணங் கூறுதல்</u>**

பதிக்கு மதனன் பரிக்கல்லணை
　　பகரு நறும்பூ மல்லிகையாம்
கதிக்கும் இலங்சிக் கடுவாளங்
　　கன்னல் சல்லிப் புன்னையம்பு
மதிக்கும் வன்மெய் யிருங்கவசம்
　　மலிந்த விரைதோ ழன்வசந்தன்
விதிக்கும் மினவன் தேர்ப்பாகன்
　　விரும்புங் குணன்ள னல்ஆமே (4)

3. இரட்டும் - அசையும்

4. கல்லணை - குதிரைமேற்றவிசு;
சல்லி - ஆபரணத் தொங்கல்

## மன்மதனுடைய பஞ்ச வில்லினது **இலக்கணங் கூறுதல்**

கதிர்ப்பூம் பச்சைத் தண்டும்வெறி
கமழும் பசியா மந்தண்டும்
மதுக்கொண் டலர வழிந்தொழுகும்
வாச முறுமல் லிகைத்தண்டுக்
துதிக்குங் கருப்பந் தண்டும்ஆழி
சூழுங் கமலப் பூத்தண்டு
விழித்தண் குடையான் எடுத்தபஞ்ச
வில்லென் றுணர்வர் சொல்வாரே (5)

## பஞ்சவில்லின் கயிற்றின் **இலக்கணங் கூறல்**

பிச்சிக் கொடியும் மடல்விளக்கும்
பிரச நறுந்தா மரைநூலு
மெச்சப் பொலிவின் மணம்வீசும்
வெட்டி வேருங் கார்வண்டும்

பச்சைப் பசுமாந் தளிரெனவே
பகர்ந்த தனுக்க ளைந்தினுக்கும்
மச்சக் கொடியோன் பூட்டியநாண்
வகையீ தென்பர் தகவுடையோர் (6)

## பஞ்ச பாணத்தின் **இலக்கணங் கூறல்**

சொற்றா நறுமல் லிகைப்பூவும்
தூய சோகின் பூவுமிக்க
கற்றோர் புகழும் மாம்பூவும்
கடிசேர் தண்டா மரைப்பூவும்
பொற்பா யலர்நீ லப்பூவும்
போரில் மதவேள் செங்கையினால்
பற்றாய்த் தொடுத்து நின்றெய்யும்
பஞ்ச பாணத் தடவிதுவே (7)

6. பிரசம் - தேன்

7. சொல் - கள்

மன்மதன் கணை எய்யும் தானம் ஐந்திற்கும் **இலக்கணம் கூறல்**

சிரசின் முல்லை நேத்திரத்தின்
திகழ்அ சோகு தன்மீது
விரவு சூதம் மார்பினிடை
விளங்கும் முளரி வயங்குபொறி
அரவப் படுத்தி நறுநீலம்
அணுகச் சமரிற் குறிநோக்கி
உரவேள் ஐந்து கணைஎய்தற்
குற்ற தானம் ஐந்தாமே (8)

பஞ்ச பாணத்தின் குணத்தின் **இலக்கணங் கூறல்**

ஏற்ற முல்லை கிடைகாட்டும்
எதிர்ந்த சோகு சென்றுபல

தோற்றங் காட்டிக் கடைபொருந்தாச்
சூதம் உடலிற் பசலைதரும்
தோற்ற முறுசெந் தாமரைப்பூச்
சிந்தை யார நினைவிக்கும்
கூற்ற மனைய நறுநீலங்
கொல்லும்வேள் அம்பின் குணமிதுவே (9)

மன்மதனுடைய மகிழ்ச்சியின் **இலக்கணங் கூறுதல்**

மனதின் மோகம் செனித்தவுடன்
மதனும் விரவி மனோபவமாய்த்
தனது சொரூபம் ரூபம்எனுந்
தன்மை தோன்றி மெய்பொலிந்து
சினவி எழுந்த சன்னதமாய்
சிலையைக் குனித்து நாண்பூட்டி
இனமென் நறும்பூங் கணைகள்தொகுத்
தெய்தும் பூசல் செய்வானே (10)

8. முளரி - தாமரை

தாமரை, சூதம், அசோகு, முல்லை, நீலம் ஆகிய ஐந்து மலர்களும் மன்மதனது ஐந்து அம்புகள்.

10. குனித்து - வளைத்து

அவன் கரும்பு வில்லை வளைக்கும்போதும்
அவன் யானை நடாத்தும்போதும்
அவன் வில்நாண் சப்திக்கும்போதும்
அவன் மீனக்கொடி தேரிற் கட்டும்போதும்
பெண்களுக்கு உண்டாகிற குணத்தின்

**இலக்கணங் கூறல்**

கனற்சிலையை எடுத்துமதன் குனிக்கும் போது
கடைவிழியில் வரிபடரும் விழிகள் ஆடும்
மினத்தருகே இருட்கயம் நடாத்தும் போதும்
இரண்டுகொங்கை விம்மலிடும் பெருமூச் செய்தும்
வனத்திலுள்ள வரிமூரல் நகையே தோற்றும்
வாஞ்சையாய் எவரிடத்தும் வசனம் கூறும்
சினத்துடனே கயற்றுவசம் நாட்டும் போதும்
தினமுறக்கம் சொப்பனமும் செய்யும் பாரே (11)

11. கயற்றுவசம் - கயல் + துவசம் = மீனக்கொடி

அவன் கிளிக் குதிரை ஏறும்போதும்
அவன் சேனைகளைக் காணும்போதும்
அவன் உடைவாளெடுக்கும் போதும்
அவன் படைவீட்டில் இருக்கும் போதும்
பெண்களுக்கு உண்டாகிற குணத்தின்

**இலக்கணம் கூறல்**

கானுலவு கிள்ளைபரி யேறும் போதும்
கரமிரண்டும் சோர்ந்துவரும் வளைநழுவி ஓடும்
தேனுலவு மொழியார்கள் சேனைமிக வரினும்
சிற்றிடையில் கலைநழுவும் குழல்முடிக்க அவிழும்
வானுலவு கைதைமலர் வாளெடுக்கும் போதும்
வாகான பணிதெரிக்கும் பாலனமும் வெறுக்கும்
சோனுலவு படைப்பவுஞ்சில் வீட்டிருக்கும் போது
துலங்குபகம் வெதுப்பமுற்றுத் தமிகசிற மணியே (12)

**மன்மதன் குடையாகிய சந்திரனுடைய கிரண குளிர்ச்சி தாவும்போதும், அவன் விருது கூறுகின்ற குயில் சப்திக்கும் போதும், பெண்களுக்குண்டாகிற குணத்தின் <u>இலக்கணம் கூறல்</u>**

12. கலை - இடையணி; கைதை - தாழம்பூ; படைப்பவுஞ்சு - படையொழுங்கு

சுடரான மதிக்கிரணம் பாய மாதர்
துடித்துநொந்து வாய்புலம்பி யலைவார் பூவின்
மிடரான குயிலொலிக்க மோகம் மீறி
மேவிவிட்ட ஆடவர்மேல் ஆவி செல்வார்
துடரான தென்றல்மென்மேற் றாவும் போது
தூக்கமில்லை நோக்கிமனம் வெவ்வே றாவாள்
படருகின்ற கடலொலித்தால் மோக மீறிப்
பயத்தையுற்றுச் சயனம்போய்ப் படுப்பார் காணே (13)

## வெண்பா

வெண்ணசுவம் பத்து விளங்குஞம லித்தூவி
நண்ணுங் கொடியாக நாட்டியே - பண்ணரிய
சங்குவண்ணன் தேர்நடத்த தானெழுந்தான் திங்களுமே
எங்கொளிப்பேன் மாதே யினி? (14)

14. அசுவம் - குதிரை; ஞமலி - மயில்

## (குறள்வெண்பா)

அனிச்சமலரும் அன்னத்தின் தூவியு மாதர்
அடிக்கு நெருஞ்சிப் பழம் (15)

விற்கரும்பு வண்டுநாண் புஷ்ப பாணம்
விண்மதியின் குடைகவரி கமுகின் பாளை
கற்கிகிளி கடல்முரசு இருளே யானை
காரிகையார் சேனைபொழில் பாடி வீடு
வெற்றிபுனை குயில்விருது காள மன்றில்
வெண்டாழை மடலுடைவாள் வசந்தன் தோழன்

பொற்கல்லணை மல்லிகைசெண் பகங்கா ளாஞ்சி
பொருவாக மதுவனம்தேர் தென்றல் தானே (16)

நூல் முற்றும்

16. கற்கி - கல்கி - குதிரை;

# AKKAMAHADEVI CHARITRA II

**- T. Sridharmurthy,**
Telugu Pandit G.O.M.L.

During the glorious period of Vira saiva religion (12th cent,) there lived a great devotee of Lord Siva, Akka Mahadevi by name, in a town called Kalyanga in the Karnataka state. She earned for herself, a permanent and covetable place in the hierarchy of saint-poetesses and saragas of the state. Unshakable faith in the Lord, independence of character, deep sense of detachment to woridly life, enormous powers of penance and charming poesy are only a few of the innumerable features of this great saint.

The life of Akka Mahadevi formed the theme of hyuns and poems at the hands of several poets. In Kannada the following works deal with her life-story:

1. Harihara's Mahadevi Akkana Rangale (C. 1200 A.D.)
2. Camarasa's Prabulingalile (C. 1430 A.D.)
3. Elanduri Harisvara's Prabhudevarapurana (unknown date)
4. Cenna Rasavanka's Mahadevi Akkana Purana (C. 1550 A.D.)
5. Virupaksa Panhita's Cenna Basavana Purana ( C. 1584 A.D.)
6. Racakavi's Mahadevi Akkana Sanagatya (C. 1600 A. D.)

The Telugu poem Prabhuligalila of Piduparti Somana written in Dvipada metre contains the story of Akkama. This is based on the Kannada poem of the same name, composed by Camarasu. The Telugu poem in turn formed the model for two different poems of the same name in Telugu, one by Piduparti Basappa and the other, by Koccerlakota Ramakavi.

The text that is now being published is a Yaksagana type of composition, **Akka Mahadevicartra** by name written by a poetess Bala Papamba. This work has an alternate tittle, **Akka Mahadevi Bodhollasa.** This is modelled on the Telugu poem **Prabhulingalila** of Somana referred to above. It is significant that the poetess Bala Papamba was also a great devotee of the Lord like Akka Mahadevi. There is no internal or external evidence to decide the date of Bala Papamba.

---

1. See No. D.No. 2130, 2131,Government Oriental Manuscripts Library, Chennai.

## జంపె

తనువైన నొసఁగి యీతరుణి మది రంజిల్ల
ననువొందఁ బరిణయంబగుదు నని తలఁచున్,
మనమైన నొసఁగి యీ మగువ మది హర్షించ
ఘనముగాఁ జేకొందుఁగా యనుచుఁ దలఁచున్,
ధనమైన నొసఁగి యీ ధవళాయ తాక్షి నే
ననుకూల పఱచుకొం దని తలఁచు మదిని 100

వ. అని యిట్లు తలంచుచు మదనశరపీడితుండై
తన నగరు ప్రవేశించి యప్పు డెటువలె నుండెను! 101

## జంపె

407. భోజనంబునకు సభాజనులు పిలిచినను
నోజ గాదని వారి నొనర బెదరించున్,
ఇదియేమి యనుచు నా యంతులందఱుఁ బల్కి
[6]యుదుటుకన్నుల నశ్రువుల నించు బెదరి,
జడి యనుచును వీఁపు చఱచుఁజెలులను జూచి
జడిసి పఱువులువారుసందు సందులకు 102

వ. మఱియు నేమనుచున్నాఁడు! 103

## రచ్చరేకులు

కీరవాణి నన్నుఁ జేరి కేరి భాషించినపుడె
కీర సంఘములకుఁ బంచదార యిడుదుఁ బ్రేమతోన,
అంచగమన నా గృహమున కంచితముగ వచ్చినపుడె
యంచవితతులకును పైఁడి యందె లిడుదుఁబాదములను,
భ్రమరవేణి మోవితేనె పరఁగ నాకుఁ గలిగినపుడు
భ్రమరములకు విరులతేనె సమర నంబుతోన నిత్తు,
ఇందువదన పాదసేవ యిపుడు సేయఁగల్గితేను
ఇందునకును కలువపూల నందముగాఁ బూజ సేతు,
మీననేత్రి ముద్దుమోము నేను జూడఁ గలిగితేను
మీనకే తనునకు కైకానుకిత్తు విరులవిల్లు 104

---

6 వుదుటు :- అను పాఠములోయతి

వ. అని మఱియును మనశ్చంచలత్వంబున నేమి సేయుచున్నాఁడు! 105

**జంపె**

నీలకచ తనయెదుట నిలిచినట్లుండినను
కీలించి బయలు కౌఁగిటఁ బట్టు నపుడు,
విరిబోణి గళరవము వినఁబడిన యట్లైన
వెరగంది చెవియొగ్గి వినఁదొణఁగు నపుడు,
కనకాంగిమైతావి గ్రమ్మినట్లుండినను
ఘనతమీఱఁగను నాఘ్రాణించుఁజెలఁగి 106

వ. ఇట్లు అంగజానలంబునఁ బొరలుచున్న రాజును జూచి, యందున్న
ప్రౌఢాంగన లేమనుచున్నారు! 107

**జంపె**

ఇది యేమి నృపవర్య! యింత బడలితి వేల?
మదిలోని ధైర్యంబు మాని యీగతిని,
ఏకార్యమైన మేమే తీర్చఁగల మిపుడు
మాకుఁ దెల్పుము వేగ మది నొకటి లేక,

యనుచుఁ బలికిన చెలుల కనియె రాజేంద్రుండు
మనసులోఁ దమకంబు మఱి నిల్పలేక,
వినుఁడు! తెల్పెద రాజ వీథి వయ్యాళిగాఁ
జనుచుండి విమలుసుతఁ గనినంత నుండి,
తప్పకను మరుఁడు పూగుత్తెఁగోలల నన్ను
గుప్పుచున్నాఁడిపుడు అప్పటప్పటికి 108

వ. ఇట్లా వృత్తాంత మంతయుఁ దెల్పి యాయింతి నొసఁగూర్పుఁడనిన
నాయింతు లేవి చేసిరి! 109

**జంపె**

వేగమునఁ జెలులు ఆ విమలునగరంబునకు
బాగుగాఁ జని యిట్లు పలికిరాతనికి,
అనఘాత్మ! నీ సుత నవనీశునకు నడుగఁ

జనుదెంచి నారమని సఖులు పలికినను,
అనినయింతులకు నిట్లని పల్కె విమలుండు
పెనగొన్న కినుక మదిఁ చేర్చి యావేళన్ 110

## అటతాళము

ముఖముునను చిఱునగవు మఱి మఱి
మొలకలెత్త విమలుఁడు
సఖులతో నొకమాట పలికెను సరసమతిని,
పాలవంటికులంబు హీనులపాలుచేసి నే
నేల నాసుత నిత్తు రాజుకు బాలరారా!
తల్లి విక్రయపఱచి దాసిని దనరఁ దెచ్చు విధ మా
పల్లవాధరి నిచ్చినపుడె పణతులారా! 111

వ. అనిన విమలునితో నా యింతు లేమనుచున్నారు! 112

## జంపె

తెలిసి తెలియకను ఈతీరుగాఁ బలికెదవు
తెలియఁజెప్పెదము విను ధీరమతితోడన్,
ధరణి దేశములేలు ధరణిపతులకు నెల్ల
దొరయె మారాజు నీతో బొంకనేలా,
కలరాజ్యమెల్ల నీకైవసంబై మించు
చెలఁగి నీసుత నిమ్ము జననాయకునకు,
అది కూడదనిన నీవడిగినంతయు ధనము
ముదిత కుంకువగాను ఇదిగొ యిచ్చెదము 113

వ. ఇట్లు నీకు సమ్మతంబు గాక యుండిన నీ
పుత్రి యున్నయెడకుఁ బంపుము. మామనోహ
రంబులుగా మాట లాడంగ నద్దేవి సమ్మతించినఁ
దోడ్కొని పోయెద మనిన, విమలుండు తన
పుత్రియున్న కడకుఁ బంఫిన వచ్చి యాదేవితో నేమనుచున్నారు! 114

## త్రిపుట

ఎన్ని నోములు నోమితో? యో
కన్నెరో! మా రాజు నినుఁ గను
గొన్న యంతట నుండి మదిలోఁ జిన్నఁబోయి,
తాళ కతనుని వాలుటమ్ములఁ
దాళనని విరహాళిఁ బొందుచుఁ
గూళమతియై యున్నవాఁ డోకువలయాక్షీ!
చెలఁగి నీ యధరామృతము దయ
చేసి యాతని దప్పి తీరఁగఁ
గలితవైఖరి నేలుకోవే కలికి! యాతని 115

వ. అని మఱియు నేమనుచున్నారు! 116

## జంపె

మదిరాక్షి! వినవమ్మ! మాటొకటి మారాజు
పదపద్మములయాన ప్రతి పల్కనేల?
బంగాళ చోళ భూపాల పుత్రిక లెల్ల
408. యంగనలు మారాజు కతిశయంబుగను,
వారలందరి కగ్రవనితవై నీవుండు
చేరి యితరులు నీదు సేవ సేయఁగను 117

వ. అని యిట్లు నైజగుణంబులుగాఁ బలికిన
చెలులతో నద్దేవి యిట్లూరకుండినఁ దన తల్లిదండ్రు
లకుఁ బ్రమాదంబు వచ్చునని యేమనుచున్నది! 118

## త్రిపుట

కలికి ముద్దులు గులుక నమృతము
లొలుక నిట్లని పలికె నప్పుడు
చెలులతో మదిలో నొకించుక వలనలేక,
మీరలీగతిఁ దెలియఁజెప్పిన
మీఱఁగారా దైన నిఁక నొక
దారి చెప్పెద వినుఁడు! ఇపుడో తరుణులారా!,

గరిమతో మీ మాటలకు మఱి
కన్నులును కాళ్లుండునని నే
పరువచేసుక యెటుల మీవెంబడిని వత్తు ?
కాకయుండిన రాజు నిచటికి
గ్రక్కునను బుత్తెంచినను మఱి
మాకుఁ దోఁచిన మాటలాడినఁగాక కాదు 119

వ. అని పలికిన మహాదేవి వాక్యంబులు విని
యాయింతులు చనునప్పు డెటువలెను! 120

క. ఆయెడ బైన నృపాలుఁడు
ధేయుతమతి సౌధమెక్కి తెఱవలరాకల్
రోయుచు వారలు వచ్చుట
బాయక కన్గొనుచు మేడఁ బటుగతి డిగ్గెన్ 121

వ. దిగి వచ్చి యేమనుచున్నాఁడు 122

## ఏకతాళి

సామజయానరో! భామ మహాదేవి
యేమనెను? చెలి యేమనెను?
కోమలాంగియును కువలయలోచన
యేమనెను? చెలి యేమనెను?
వామలోచన వనితామణిన
న్నేమనె? చెలి యేమనెను? 123

వ. అని మఱియు నేమనుచున్నాడు! 124

## త్రిపుట

**జలజలో**చన లార! మీరటు
చనిన యుద్యోగంబు కాయో?
ఫలమొ? యని నృపవర్యుఁడడిగినఁ బలికి రపుడు,
మీరు **తలఁ**చిన తలఁపు వృథ కా
నేరదది బ్రహ్మను కూలత

చేరికైనది మీకు మదిలోఁ జింత వలదు,
ఆమహేశ్వరి మిమ్ము రమ్మని
నది యటంచును చెలులు పలికిన
నది యటంచును చెలులు పలికిన
ఆమహీపతి యపుడు మోహాయత్తుఁ డగుచున్ 125

వ. అప్పుడేమి సేయుచున్నాఁడు! 126

సీ. ఆవేళ నృపవర్యుఁ డతిసంభ్రమంబున
లోలత బురుసారుమాలు గట్టి
నవరత్న ఖచిత మౌకా నవ్యభూషణములు
హవణికతోన దేహమునఁ దాల్చి
తీరైన కస్తూరితిలకంబు ధరియించి
మేలైన హోంబట్టుసాలు గట్టి
నిండువేడుక గండపెండెంబు ధరియించి
గరిమఁ గర్ణములఁ జౌకట్లమర్చి

తే. భేరి భాంకార వాద్యముల్ బోరుకలఁగ
ఛత్రచామరలాదిగా సఖులు పట్టి
యూడిగంబులు సేయంగ నొఱపు మీఱ
వచ్చి విమలుని నగరిలోఁ జొచ్చె నపుడు 127

వ. ఈ విధంబున వచ్చిన రాజును జూడక
తలవంచుకొనియున్న మహాదేవినిం జూచి యారాజేమనుచున్నాఁడు! 128

## అటతాళము

ఏల మోమరవంచెదవు కని యిందువదనా నేనొక
లీలవాఁడనె? కరుణచే నన్నేలుకొనవే!,
పలుకు లమృతము లొలుక నాతోఁబలుకరాదో?
చెలఁగుచు కవిసి చీనాంబరము లెంతయుఁగట్టరాదో?
నలినలోచనాకింత నాతో నవ్వరాదో? నా తుల
జలజనేత్రలకెల్ల మేలై మెలఁగరాదో? 129

వ. అని మఱియు నేమనుచున్నాఁడు! 130

## ఏకతాళము

కరుణఁ జూడవె పూఁబోఁణీ! నీ
కరుణవాఁడనె పూఁబోఁణీ!
పచ్చమెచ్చకే పూఁబోఁణీ! పార
పొచ్చెము సేయకె పూబోఁణీ!
చలము సేయకే పూఁబోఁణీ! నా
చలమీడేర్చవె పూఁబోఁణీ!
మరుశరములకిఁక పూఁబోఁణీ! వే
మరు నేఁ దాళనె హూఁబోఁణీ! 131

వ. ఇట్లు కామాంధుండై పలికిన రాజుతో
మహాదేవి యేమనుచున్నది! 132

## అటతాళము

వట్టి మాటలచేతఁ బందిరి పెట్టెదీవు మఱియొక
పట్టు గలిగిన మాట పట్టె పట్టినాను,
అందులకు హర్షించినను నేయందు నిలతు మీరలు
అందులకొఁ డఁబడకున్న మిమ్మేనంట నధిపా!
ఉగ్రకాననములకు నేను మహోగ్రతపము సేయఁగా
ఆగ్రహంబునఁ జనుదు వినుమో యధిపవర్యా! 133

## రాజు ప్రమాణములు పలుకులు

వ. ఈ విధంబున ధీరవాక్యలబులుగాఁ బలికిన
మహాదేవితో నారాజు ప్రమాణంబులు పలికెనట యెటువలెను! 134

సీ. నీ మాట తప్పిన నిన్ను నిందించినఁ
దనకులాచారంబుఁ దప్పువాఁడ
నెల్లజీవుల వృథా హింస చేసినవాఁడఁ
దల్లిదండ్రుకుఁ గాదనినవాఁడఁ
బరకాంతలకు నాసపడిన పాపాత్ముండఁ
దనరి నిత్యము కల్లుద్రావు వాఁడ

409. నీచులతోc బొందు నెఱపి చేసిన వాడ
★జెలికాంఁడ్ర నమ్మించి చెఱచువాఁడ
తే. నిట్టి క్రూరుల జోడుగా నిల వసింతు
నతివ! నే మాట దప్పిన యాక్షణమున
ననుచుc బ్రతినలు పలికిన యవనిపతికి
ననియె నాదేవి మదిని భయంబు లేక 135

## త్రిపుట

ఎంత బాసలు చేసినను తా
మెపుడు కుటిలగుణంబు విడువరు
మంతనంబునc బురుషు లిలలో మానవేశా!

ఎనసి పాముల పల్లలకుc బా
లెన్నిపోసిన విషము విఱుcగునె?
తనరి వేములc దీపు గలదా? ధరణినాథా!

కానc బురుషుల నమ్మరాదని
గౌతముని సతివలన వింటిమి
నేను నీ సత్యంబు నేగతి నిజమనందు? 136

వ. అని మఱియు నేమనుచున్నది! 137

క. వగపులు సట వర్తన నహి
మగుడన్ మీమటా లెండమావులు దలcపన్
వగవగల బాస చేసిన
మగవారిని నమ్మరాదు మానవనాథా! 138

వ. అని యిట్లు నిశ్చయ వాక్యంబులుగాc బలికిన
మహాదేవితో నారాజమౌళి యేమనుచున్నాఁడు! 139

## జంపె

కలికిరో! నన్నింత చులకcజూచెదవునా
బలవంతమెచ్చకను భామాల లామ!,

---

★ చెలికాండ్ర

ఎలనాగ! నాగుణము లెఱుఁగకాడితిగాక
పలుకు లేటికి నిమము పద్మాయ తాక్షి!,
నీకోర్కె చెల్లించి గాక నిన్నంటనే
యోకొమ్మ! నీ పాదయుగమాన వినుమ! 140

వ. అని పలికి యింక నిక్కడ నాలస్యంబు వలదు నగరు ప్రవేశించుమనిన, మహాదేవి మీరు ముందర చనుఁడు. వెనుక నే వచ్చెద ననిన, రాజు వేగంబునం బోయి యలంకారభూషితుండయ్యెనట యెటువలెను! 141

## అర్ధ చంద్రికలు

వగమీఱ సిగనిండఁ దగఁ బువులు చుట్టెన్
పేటంచు దుప్పటొక నీటుతోఁ గప్పెన్,
తళుకుగల హంవిరుల తాయెతు ధరించెన్
నుదుటఁ గస్తురి రేఖ నుదుటుగా దిద్దెన్,
కప్పురపు విడయంబు నొప్పుగాఁ జేసెన్ 142

వ. ఇట్లలంకార భూషితుండై మఱియును దుశ్చేష్టలఁ బోవుచుండెనట యెటువలెను! 143

## జంపె

చెలియరూపంబు [7]నొకపలక మీఁదను వ్రాసి
కిలకిలనే నవ్వి పెదముల మీఁద వ్రాలెన్,

6. అప్పటప్పటికి నొక యుప్పరిగపై నెక్కి
కుప్పించి దుముకు చుంగులు జాఱఁగాను,
ఏయింతి వీథిలో నేతేరఁగాఁ జూచి
యాయింతి కాఁబోలునని తలఁచు మదిని 144

వ. ఇవ్విధంబున మఱియును విరహానలం బగ్గలంబైనఁ దనమనంబున నేమని తలపోయుచున్నాఁడు. 145

క. ఏమో! చెలి రాదాయెను
జామాయెను వచ్చి తాళఁజాలను నాహా
కామునికాఁకల నోర్వను
నోముఫలం బేమి సేతునో యని వగచున్ 146

---

7 నొకముక మీద

వ. అంతనామహాదేవి రాజ గృహంబునకు వెడల నుద్యోగించెనట యెటువలె! 147

## అటతాళము

పల్లవాధరి యపుడు నొసపరి బాగుగాను పచ్చల పల్లకెక్కెను సకల పరిజనులెల్లఁ గొలువన్,
పొసఁగ భేరీ పటహ వాద్యము బోరు కలఁగన్ చెలఁగుచు
శశిముఖులు వింజామరంబులు సారె వీవన్,
ఇమ్ముగా దాసీజనమ్ములు క్రమ్మి కొలువన్ వేడ్కను
అమ్మ వెడలెను అపుడు బంగరు బొమ్మవలెను 148

వ. ఇవ్విధంబున వెడలి రాజద్వారంబున నిలిచిన, ఆ రాజతిశయానందంబు నాయింతి కెదురుగాఁజని, తోడ్కొని పోయి రత్నసింహాసనంబున నుంచినఁ, దత్సమయంబున సూర్యాస్తమయ చంద్రోదయంబు లయ్యెనట యెటువలెను! 149

## త్రిపుట

అంబ యని తెలియంగనేరని
యట్టి దుర్గుణిఁ జూడనని వే
గంబె యపరాంబుధికిఁ జనెఁ బంకజహితుండు,
ధరణిపతి మోహాంధకారము
నెఱసెనో దిశలెల్ల ననుగతి
గరిమ నలుదిక్కులను జీఁకటి గ్రమ్మకొనియెన్,
అక్క నిక్కడఁ జూతమని సుర
లంబరంబున నిల్చు విధమునఁ
జుక్క లంబర వీథి నుండెను పెక్కుగాను,
ఇందుశేఖరురాణి వచ్చిన
దిదగొ! చూడుఁ డనిన విధమునఁ
జందురుం డుదయించె వెన్నెల నందడింపన్,
మానవేశ్వరుకోర్కె మాటిన
మాడ్కిఁ బద్మము లుడిగెఁ గల్వలు
మానవతి ముఖకళలు చెలఁగిన మహిమ చెలఁగెన్ 150

వ. ఆ సమయంబునఁ జెలువ యొక దివ్య నివా

410. సంబు శృంగారించి యచ్చోట నద్దేవి నుంచి యా
యింతులు చనిన పిమ్మట, ఆరాజు హెచ్చిన తమ
కంబున నచ్చోటికి వచ్చి యమ్మహాదేవిని
జూచి యేమనుచున్నాఁడు! 151

## కురుచజంపె

మానవతిరో! యిపుడు నీమోవి
పానక మియ్యఁగదవే!
జాగు సేయనేలనే! చెలియరో!
జాము నే తాళలేనే!
కుసుమశరుని కేళిని నను గూడి
యినుమంత సేపుండవే! 152

వ. అని పలుకుచుఁ దమకం బాప లేక పట్టఁబోయిన నాదేవి యేమనుచున్నది! 153

## అక్కమ కోరిక రాజు తిరస్కరించుట
## ఏకతాళము

పట్టకు నృప! ననుఁ బట్టకు నామాట
పట్టి యొసంగినను బట్టుదుగాని,
యనిన దేవితో ననియె క్షితీశుఁడు
మనమునఁ దమకము మఱి పెనగొనఁగన్,
మదిరాక్షిరో! నీమదిలోఁ గోరిక
యిది తెల్పుము నేనిదె చేసెదను 154

వ. అనినరాజుతో మహాదేవి యేమనుచున్నది! 155

## జంపె

అవనీశ! నీమదిని నరమరేమియు లేక
శివభక్తుఁడవు కమ్ము క్షితి జనులు పొగడన్,
జీవనాయకుఁడైన భావజారిని నిపుడు
నీవు ధరియించు మిది నిశ్చయంబధిపా!

యనుచు నీగతి దేవియనినవాక్యములు విని
జననాయకుని మదికిఁ గినుకయును బొడమెన్ 156

వ. అప్పు డారాజేవిధంబున నుండెను! 157

## త్రిపుట

ఇనుని కిరణంబులకు కుముదము
లణఁగి యుండిన రీతి రాజుకు
ఘన సదాశివు భక్తి యన మదిఁ గినుక యుండెన్,

అలరు సంపెఁగ తావి భ్రమరం
బాన వెఱచిన పూన్కి నా దొర
కలిత శంకరమూర్తి నప్పుడు గట్ట వెఱచెన్,

ఆదిగొ సింహంబనిన నేనుఁగు
బెదరి పరువులు పాఱు విధమున
మదనహరుఁ డనినంత నా దొర బెదరి యుండెన్ 158

వ. ఇట్లు కొంత తడవూరకుండి, యారాజు శివుని నిందించెనట యెటవలెను! 159

## జంపె

తిండి గానక వెండికొండలందు నుండు
చండిజంగము నెంత కొండచేసెదవు?
మరునిబూడిదె పూసి తిరుగు సోమరిని
పలుమరెంత పొగడెదవు? విరిబోణీ! నీవు
ఒళ్లెఱుంగక యంత గుల్లకూఁతలు కూయు
కల్లరిని నీవెంత ఘనము చేసెదవు!
త్రాగఁ గంచము లేక తలపునుక నవరించు
జోగివానిని ఎంత జోలి చెప్పెదవు,
బట్ట లేకొకతోలు గట్టి కొన్న యనాది
నొట్టె పొగడెద వింత పట్టుదల వదలకను 160

వ. అని యిట్లు వెగ్గులాడిన రాజుతో నమ్మహాదేవి భక్తి పాతివ్రత్యంబున నేమనుచున్నది! 161

## అక్కమహాదేవియులుక

### త్రిపుట

జోగి యని శంకరుని నేల యొక
లాగుగా నాడెదవు తెలియక
నాగకంకణమూర్తిని త్రిభువన యోగి కాఁడే!

భూతిపూసిన మేనివాఁడని
హేతుకృత్యము లాడెదవు ఈ
రీతి రతిపతిత్రుళ్లడంచిన భూతి గాదే!

ఏది తెలియక శివుని నీవు అ
నాది పురుషుండనెదు క్రొవ్వున
నాది మధ్యాంతంబులకు గురుండతఁడె కాఁడా?

పాలుపడి శంకరుని నిల క
పాలపాత్రుండనుచు నెంచెదు
లీల బ్రహ్మను దునిమినట్టి కపాలధారి,

మరులు జంగమటంచు శంభుని
మాటిమాటికిఁ జులుక చేసెదు
మీరు శంకర దేవుఁడైనది యెఱుఁగవధిపా! 162

వ. అనిన మహాదేవితో క్షితీశుం డే మనుచున్నాఁడు! 163

### జంపె

ఏమి పనులైన నేనేమి చేసెదఁ గాని
మేము లింగము గట్ట మేరగాదతివా!
మాకులాచారంబు మగువ! నీకొఱకుఁ
బోనూకుచు నేలింగంబు జోకతోఁ గట్టి,
తలవెంట్రు కలయంత గల బంధువులలోన
తలయెత్తుటెట్లనే తరళాయతాక్షి! 164

వ. అని పలికిన రాజుతో మహాదేవి యేమనుచున్నది! 165

### అక్కమ నిర్వాణయై పయనించుట

తే. మానవేశ్వర! వినుము ముమ్మాటికైన
నేను నీతోడ బొంకినదానఁ గాను

పూని మఱి నీవె బొంకులపుట్టవైతి
కాన, మగవారి గుణము లీగతిని దలఁప 166

వ. అని యిట్లు రాజును విడనాడి యప్పుడేమిసేయుచున్నది! 167

## ద్విపద

ఆవేళ నక్కమహా దేవి చెలఁగి
యీ వట్టి నటన నాకేమిటి కనుచు
సరవి వీరోచితాసనమున నిలిచి
మఱి యింద్రియంబుల మార్గంబు లుడిపి
పరఁగు సప్తధళంబుపై రెండు వేలు
మెదియ నాళులు పట్టి మేజిడ్డు గడిగి
వలసిన రెండు త్రోవలయందుఁ జేరి
మెలఁగుచునున్న సమీరుని బట్టి
వెదకి పశ్చిమ వీధి వేడ్కతో నుంచి
విదిత కోణత్రయ విమల స్థలమును
ఘనత తోడుత శుద్ధి గావింధి మించి

411. అనఘ సహస్రాగ్రమగు కమలమున
మనసు ఇట్టట్టు తా మగుడిపోకుండ
నునిచి యావేళ మనోల్లాసియగుచు
సారె కుండలి నిజ శక్తిని గూర్చి
యాఱుచక్రంబుల నరుదుగాఁ గడచి
యంతట సితకరు ననువుగాఁ జేసి
యంతఁ జిత్సుఖ రూపమై మేను మఱచి
సలలితంబుగను ఖేచరముద్ర వంటి
పులకాంకురంబు లింపు దలిర్చు చుండ
నిల రెంటఁ జొరక మూఁడింట నేర్పడక
యల నాల్గు త్రోవల నగు తత్త్వమగుచు
గరిమతోనైదింటి కాదియై నిలిచి
యిరవొంద నాఱింటి నిమ్మగాఁ గడచి
యాదికి నాదియై యతివేడ్కను జన
తాధిపమగుచు నంతర్నాడి యందు

ననుకూలమైనట్టి యా బద్ధ పశువు
ఘననిష్ఠయే వేదికగును దలంప
సకలేంద్రియంబులే సమిధలు మఱియుఁ
బ్రకటిత గురుబోధ పావకుం డనఁగ
నరయ యోగామృత మాజ్యంబు గాఁగ
మఱి పరమానంద మాయోగ ఫలము
తగఁ జెల్లుచున్న నంత ర్యజనంబు
నొగిఁ జేసి యవ్వల నున్నట్టి దేవు
నాదివ్య రూపుని నా పరమాత్ము
మోదంబుతోఁ జిత్తమునఁ జేర్చి యపుడు
మట్టు మాఱిన మోహమనియెడు వస్త్ర
మట్టె ★బిరబిరదీసి యటు పాఱవైచి
భవబంధము లనఁగఁ బఱగిన సొమ్ము
లవలీలతోఁదేసి యవనీశుమీఁదఁ
బటు తరబుద్ధిచేఁ బారంగవైచి
చటులతతోడ నిశ్చల భావమునను
కరమున లింగంబు! గట్టిగా బట్టి
కురులచే దేహంబు గుఱుతుగాఁ గప్పి
శుభ్ర [1]భక్తను భూతి సుదతి మైఁ దాల్చి
శుభ్రాంగుఁ డాహరు మాటి వహింప
బరమేశు!డో యను భావంబుతోడఁ
బురజనుల్ గదిసి యింపునఁ జూచుచుండఁ
బరమశివధ్యాన భరితాత్మ యగుచుఁ
నరవితోఁ దత్పదాబ్జములు దలంచి
ప్రభురాయ! ప్రభురాయ! ప్రభురాయ! యనుచు
విభవంబుతో రాజ వీథి నేతేర
సకల జనంబులు సకల బంధువులు
నకలంకగతి వచ్చు నక్కమఁ జూచి 168

వ. ఇట్లు వచ్చిన మహాదేవిని జూచి, పురాంగన లేమనుచున్నారు! 169

---

★ మాత్రాధిక్యము - 1 భక్తి + అను

## జంపె

ఓయమ్మ! యీవనిత యున్న విధిఁ జూచితే
ప్రాయమంతయుఁ దృణపాయంబుఁ జేసి,
కాదమ్మ! చెలియకు సుమాళంబు కాఁబోలు!
ఆదిఁ దెలిసి వచ్చునా! యనియె నొకతె,
వినవె యోచెలి! చేర విడిచి వచ్చినఁ గాని
తన నిష్ఠ గానరాదా? యనియె నొకతె,
మనసిగ్గులన్ని యీ మగువ పుట్టినయ పుడె
చనియెఁ బోపొమ్మనుచు జరిగె నొక భామ,
చూడ సిగ్గయ్యీని సుదతి నంచని యొక్క
ప్రోడ కన్నులు మూసి జాడనే జరిగెన్,
స్త్రీల పురుషులకొక చీరగట్టించె (?)
నీవాలుగంటెంత గయ్యాళి? యనె నొకతె,
యెవరెరి వ్రాఁత ఫల మేరీతి నుండునో!
యవియెంచ మనకేల? యనియె నొక ప్రౌఢ 170

వ. ఇట్లు పరిపరివిధంబుల నాడుచున్న సమయంబున నద్దేవి తలిదండ్రులు వచ్చి యేమనుచున్నారు! 171

## అటతాళము

అమ్మ! యీగతి నేల చనియెదు మమ్ము విడచి యిప్పుడు
నెమ్మితో రావె! మాన గరమ్మునకును,
ఘోర తపములు చేసి కంటిమి కోరి నిన్నునింకనే
దారి నోర్తుము నీవు ఇప్పుడే ధారిఁజనఁగ,
ఇంచుఁబోణిరొ! నిన్ను విడిచి భరించుటెట్లు? మాపయి
వంచనెంచక మమ్ము నీదయ యుంచి రమ్ము! 172

వ. అది దైన్యోక్తులుగాఁ బలికిన తలిదండ్రులతో నద్దేవియేమనుచున్నది! 173

## జంపె

ఓ వృద్ధులార! యీ యుపతాప మేమిటికి?
ఆవృద్ధుఁ బ్రభువు నే నరయఁ జనియెదను,

అల్లమకు నాదేహ మర్పించినాను మీ
యుల్లంబులోఁ దాప ముంచకుండికను,
అనిన దేవిని జూచి యలరి యా తలితండ్రు
లనిరి మనమున భేదమును దొలంగఁగను
ఓ తల్లి! మనమున్నరీతి మది నుంచి ప్ర
ఖ్యాతిగావమ్మ! యా భూతేశుకరుణ,
మావంశమునఁ బుట్టి మమ్ము ధన్యులఁ జేయ
నీవు అల్లమ నరయ నికఁ జనఁగదమ్మ! 174

వ. అని పలికి కొంత దవ్వు తమ పుత్రి ననిపి వచ్చి రాజ్య ప్రతిపాలనంబు సేయుచున్నంత, మహాదేవి ప్రభువు నేవిధంబున వెదకుచున్నది 175

## ఏకతాళము

తిరముగఁ బంచేంద్రియ కాననముల
మఱవక ప్రభు నమ్మానిని వెదకును,
విక్రమమున షట్చక్ర పురముల ప
రాక్రమమున నాపణంతటు వెదకున్,

412 తనువులు మూఁడిటఁ దనరెడు గుహలను
ఘనుఁడగు ప్రభువును కలికటు వెదకున్,
అష్ట యోగములు ననియెడు దేవు ల
భీష్టత ప్రభువును నేమర కరయున్ 176

వ. ఇట్లు వెదకుచు మహాదేవి భూతలం బంతయు పుర గృహములు మునిపల్లెలు వనంబులు నాదిగాఁగల మహాటవిం జొచ్చి, యఖండ మండలాకారప్రభావంబుతో పుడమితో ప్రఖ్యాతి నొందువాఁడా ప్రభువే నన్నాకడిమిని రక్షించుము ఇప్పుడు. 177

## కల్యాణపుర వైభవము

## ద్విపద

ఈ రీతి నల్లమ నింతంత వెదకి
ఘోరాటవులయందు ఘోరచిత్తమున

జనియెడువేళ నా శరభ శార్దూల
ఘన గండభేరుండు కంఠీరములు
ఈ శురాణిదె వచ్చె నిందఱు మనము
దాసత్వ మొగిc జేయc దగునని యపుడు
సేవ కవృత్తులు సేయుచుc జెలcగి
కేవల భక్తిచేc గీ ల్కొని కొల్వ
నటు చనుచుండెడు నక్కమc జూచి
కటకట! యెండకాcకల డస్సె ననుచు
నమరులు ఛత్రంబు లనిపిరో! యనcగ
ప్రమదంబుతో మేఘపంక్తు లావేళ
పడcతికి నిండుగాc బఱతెంచె నపుడు
కడు భక్తితోడ నక్కమ చనుచున్నc
జెలియకు నెమ్మేను చెమరింపc జూచి
కటకట! యెండకాcకల డస్సె ననుచు
మలయమారుతము నమ్మదముగా వీవ
రామక్క నీపాదరజ మటు సోకి
యామేదినిని శిల లతిమృదు లయ్యె
రుద్రాణి దిగ్వస్త్ర రూప మంతయును
క్షుద్రుజనంబులు చూడరాదనుచు
ధరణీలలామయుc దనమది సొక్కి
కరుణచే మేల్మునుc గిచ్చెనో! యనcగ
భూపరాగంబులా పొలcతిపైc గప్పె
రూపింప నీరీతి రుద్రాణి చనcగ
కర మర్థితోడ బంగారుకై చనcగ
పరునంబు చిక్కిన భాతి నవ్వేళc
గనుపట్టె ముందఱ గగనంబు ముట్ట
ఘనపాపహరము శ్రీ కల్యాణపురము

వ. అట్టి కల్యాణ పట్టణం బెవ్విధంబున నుండెను

## త్రిపుట

ఆమహేశ్వరి కీర్తి క్రియ దిశ
లందుఁ బర్విన ధవళ గోపుర
మామకొని మిన్నంటి యుండెను ప్రేమ మీఱన్,
అక్కఁ గన్గొన నురలు రథముల
నక్కడక్కడ నిల్పు విధమున
దిక్కులన్నియుఁ గప్పెఁ గొమ్మలు దిశలు మించన్,
అంగనామణి చనుచు నుండఁగ
నంతటంతట రంగు మించఁగ
బంగరంబుకవాటములు శోభిల్లు చుండెన్,
మణిమయంబగు తోరణంబులు
మంచి మౌక్తిక సరులు ముగ్గులు
గణనకెక్కిన పసిఁడి మండప గౌరవంబు,
బాల సూర్య ప్రభలు మించిన
పసిఁడి ద్వారముఁజొచ్చి యక్కమ
చాల మది రంజిల్లి సంశయచలన ముడిగి 180

వ. ఆప్పు డనుభవమండపాభ్యంతరంబునఁ బ్రభువు కొలువు దీర్చి కూర్చున్న సమయంబున, 181

## ద్విపద

శ్రీకరలీలచే సిరులచే మించు
ప్రాకటంబుగ భక్తి ప్రఖ్యాతముగను
భానుకోటీతేజు బసవన్న నంత
తను గొల్చియుండంగ ధన్యులైనట్టి (?)
ప్రమథ గణంబులు ప్రస్తుతిసేయ
నమరులు నావేళ నతివేడ్కఁ జూడ
శశిధవళాంగుండు చెల్వుమీఱంగ
నొసపరి నిండు కొల్వున్న యల్లమను
జూచి మహాదేవి సురుచిరభక్తి
సూచనగాను బ్రస్తుతి చేసి యపుడు

వలనింద్రియముల కవాటముల్ మూసి
బలిమి మనస్తాళ బంధంబు చేసి
నేత్రముల్ మోడ్చి తా నిశ్చలత్వమున
యాత్రనాడులయందు నలరెడు మలయ
మారుతంబును నాళమధ్యంబునందుఁ
బూరించి క్రమమునఁ బోవంగ నిచ్చి
జలజాత నిశ్రేణి నరగున నెక్కి
తలఁపు లోపల నచే తనత్తత్వమునను
పరమయో గంబును భావంబు చాల
బరికించి మిక్కిలి ప్రబలి యంతంత
మింట వెన్నెలరాజు మ్రింగి సద్గోష్ఠి
నంటి లోపలతత్త్వ మంది యవ్వేళ
లలి నాగకన్యాలలామ దర్శించి
కలయ నంతర్జ్యోతిఁ గనిన చందమున
నల్లమ ప్రభువు నా యక్కమ గాంచి
నల్లలితోత్సాహ సంపద మెఱసి 182

వ. ఇవ్విధమునఁ బ్రభువును గాంచి యప్పుడేమి సేయుచున్నది! 183

## ఏకతాళము

వేగమె చాగిలి మ్రొక్కుచు తా నను
రాగమె (గదురగ) రాజీవాక్షి
శరణు చొచ్చితి శివ శరణుల కనుచును
శరణులు తనకిదె శరణార్థనఁగన్,

413. ఇతరదైవతముల నెన్నక నీవే
గతి యని నమ్మితి సతతదయాళా!
అజ్ఞానిని నన్నాదరించి నీ
సుజ్ఞానాకృతిఁ జూపవె గురుఁడా!
త్రిభువన రక్షక! త్రిగుణాత్మక! యిఁక
అభయమొసఁగి నన్నతిదయ నేలు

వ. అని మఱియు నేమనుచున్నది! 184

## జంపె

పాహి మద్గురురాయ! పాహి భక్తవిధేయ!
పాహి నిర్మలకాయ! పాహి ప్రభురాయ!
శరణు శ్రీగురునాథ! శరణు సద్బృదయూథ!
శరణు మాయానాథ! శరణు సద్బోధా!
జయతు సజ్జనపోష! జయతు సద్గుణ భూష!
జయతు నిర్జితదోష! జయతు మృదుభాష! 185

వ. ఇవ్విధమున స్తోత్రము సేయుచు వచ్చు మహాదేవినింజూచి, ప్రభువు బసవేశ్వరునితో నేమనుచున్నాఁడు! 186

## జంపె

కంటివే బసవ! యీ కలికి చనుదెంచు గతి
యొంటిమై తనవయసు పెంటపాల్సేసి,
నారియై యలరు దనునారి దగలకను ఈ
నారి నన్నరయు చిన్నారి తనమునను,
మాచేతఁ బరతత్త్వమర్మ మరయఁగ వలసి
యీచందమున వచ్చె నీచకోరాక్షి 187

వ. అని పలికినఁ బ్రభువు సముఖంబున నున్న సిద్ధరామయ్య మొదలైన ప్రమథ గణంబులేక వాక్యంబుగా నేమనుచున్నారు! 188

## త్రిపుట

బళిరె! యీ స్త్రీ బాల యే భవ
బంధముల నెడఁబాసి మదిలో
తళుకుబెళుకు మదియొకింత లేకిట్లరుదెంచు టరిది,

చట్టయను చదలంటి యువవా
సములు వ్రతములు సలుపువారికి
నిట్టి దిట్ట తనంబు దొరకు నేపట్ల వెదుకన్,

యౌవనంబున జవ్వ నమున (?)
నెక్కువగు రూపంబుతోనే
యువ్వ నిర్వాణదశత వచ్చిన దహహ వింత,

ఎంతయైనను మొదలిగుణ మటు
విడువననియెద లేక యీగతి
నింతులకు నీరీతి గుణములు వింత గాదె!

తలవణంకిన పెద్ద తనమునఁ దగు
ధరణిలోపల సద్గుణంబులు
గలిగినను శిశువైనఁ బెద్దగు ఘనత మీఱన్ 189

వ. ఇవ్విధంబునఁ బొగడి, తనుఁ జేరవచ్చిన యక్కమహాదేవిని జూచి ప్రభువు కఠినోక్తులుగా నేమనుచున్నాఁడు! 190

## జంపె

ఎగ్గు సిగ్గిటువిడిచి యగ్గలిక మగవారి
దగ్గరికి నీవు రాదగదు పోపొమ్మా!
నీ కన్న పరతత్త్వ నిర్ణయలు లేరాకో!
కోకవిడిచిన వారి లోకమునఁ జూడన్
బాహ్యమెఱుఁగక గుప్తభక్తి సేయరె యెవరు
బాహ్యలంపటలకే పాలుపడితీవు,
మగువరో! నీవు ఈ మాడ్కి వచ్చిన నిన్ను
జగములో నొకరీతి చాల నిను నగరె? 191

వ. అనిపలికిన ప్రభువుతో మహాదేవి యేమనుచున్నది. 192

## జంపె

పరతత్త్వ నిధియైన పరమేశ్వరుని సతికి
మడి కోకలేల? పల్మరు ఎంచిచూడ,
తను మాన ధనము సంతతము విడిచిన నాకు
మనసిజుని తోటి మొగమాట మేమిటికి?
అకలంక తేజుడగు సకలేశ్వరుని భక్తు
లకు నేల నన్ను నొక లాగుగాఁజూడన్,
సుకృత దుష్కృతములను చొరక నిర్గుణవృత్తి
వికృతిఁ బొందిన నాకు వేషమేమిటికి?
అని మహాదేవి పలికిన వాక్యరీతి విని
మనసు గనవల సెల్ల మాత్ర ప్రభువు పలికెన్ 193

## త్రిపుట

దృశ్యరూపచి......దాల్చిన
దృశ్యరూపాధికుఁడు శంభుఁడు
దృశ్యమునకు నదృశ్యమునకును తెలియ పొందె,
కలికి! చీఁకటి గుంపులకు భా
స్కరుని దీధితి కగునె యోగము
పలికితివి చాల్చాలు చెలిని పలుకు లిఁకను,
వెలఁదిరో నీమాయచే నను
వెతలఁబెట్టేనంటివా నీ
వలలఁ జిక్కేవాఁడఁగానే వాలుగంటీ! 194

వ. అని యిట్లు వ్యంగ్యము లాడిన ప్రభువుతో మహాదేవి యేమనుచున్నది! 195

## అటతాళము

మీరలేగతి ననుచు వచ్చిన
మీరలిపుడు నన్నిటు
లారజేసిన నెందుఁ జనఁగల నేను గురుఁడా!
ఎంత బెదరించినను ఇఁక నే
నెవరిచెంతఁ జేరను
కంతు సంహర! నాపై కరుణ యుంచు,
తలఁప మీదా సానుదానుల
దాసినగుచు వచ్చితి
అలుకలేటికి స్వామి! నన్ని పుడాదరించు 196

వ. అని యిట్లు దైన్యోక్తులు పలుకుచు ప్రభువు పాదంబులమీఁద వ్రాలిన, లేవనెత్తి కరుణారసంబుతో నేమనుచున్నాఁడు 197

## రచ్చరేకులు

కంబుకంఠి! యేను నీ గుణంబు జూడ నిన్ని యన్య
యంబులాడి తవియు నీ మనంబులోన నూచవలదు,
నాఁడు శిశుని బోవనాడ తాళు తాళు కొనంగలేదె

నేఁడు నీదుమ నంబు లోన నించుకైన కినుక దగదు,
ఎన్ని వగల నరసి చూడ నంతయోర్పితి వవుర భళిరె!
నిన్నువంటి చెలులు జగతి నెన్నిగతుల వెదుకఁ గలరె? 198

వ. అని మఱియును ఏమనుచున్నాఁడు! 199

## జంపె

నీ శక్తి నీ యుక్తి నీ భక్తి నీరక్తి
నీశాంతి నీదాంతి నేనెందుఁ జూడన్
నీ నేర్పు నీయోర్పు నీ బలిమి నేచెలిమి
నీనయము నీభయము నేనెందుఁ జూడన్
నీశౌర్య మీధైర్య మీగభీరత బుద్ధి
యేశిష్య వర్గముల నెందు నేఁ జూడన్ 200

వ. అని మఱింయు నేమనుచున్నాఁడు! 201

## అక్కమకు ప్రభుదేవర గావించిన యోగవిద్యోపదేశము

## ద్విపద

కొమ్మరో! నీవింత కోర్కెచే మమ్ము
నమ్మవచ్చిన విడనాడిన యపుడె?
వచ్చు దోషంబిఁక వనితరో! యనుచు
మచ్చికతో నల్లమ ప్రభు వపుడు,

సురుచిరంబగు యోగ సూత్రంబు జీవ
పరమాత్ములకు నైక్యభావంబు నీకు,
నెఱిఁగించెదము విను మెంత లేదనక
పరమతత్త్వ జ్ఞాన పరవమును దెలియ

రేచ పూరక కుంభ రీతులందు
సూచనల్ దెలిపి భాసురలీల నపుడు
ఒనరఁగుండలిరేచియున్నతంబైన
తనరు చతుర్ధ శాంతర మెత్తి యూర్ధ్వ
ముఖముగాఁ ద్రిప్పి యామోదంబుతోడ

నఖిల దుర్మోహల తాళి బంధములఁ
బోనూఁకి తత్త్వావబోధంబునందు
లీనమై యుండి మాలిన్యంబు మాని
తొమ్మిది త్రోవలు తొడరి బంధించి
యిమ్ముగా బ్రహ్మాండ మింతయు నాత్మ
లోనుండఁ జూచుచు లూనత లేక
మాన కంతట పరమానందమునను
ఒగి నిష్ఠఁ బ్రాణసంయుక్తిని షడ.....
మగ నందు లింగైక్య మారూఢిఁ దెలిసి
యంత నంతః కరణాది తత్త్వముల
మంతున హృదయ పద్మాంతంబునందు
స్థిరమైన హంసను జీవుని బట్టి

మఱి మనస్సున నున్న మారుతంబులను
వెడలించి సమరసవిధిచేత మించి,
ముడుగ కాత్మధ్యానమున సదా మెలఁగి
తను తరంబుగ సచేతన తత్త్వమునను
కనుబొమల్ ముడివడఁగాను భ్రూమధ్య
ద్విదళంబునడుమ దేదీప్య బ్రహ్మంబు
సదమలోక్తిని గని సంభ్రమం బొదవ
ఘనత నోంకారంబు కర్ణాంతరమున
వినఁబడు మదిలోన వేడుక తోడ
నని యిట్లు యోగ సమాధులు దెలిపి
వనజాయ తాక్షిని వదలక పిలిచి
సిద్ధాసనంబున స్థిరముగా నిలిపి
శుద్ధాత్మురాలైన సుదతికి నపుడు
హస్త మస్తకయోగ మలవడఁజేసి
హస్తద్వయంబున నంటి ఫాలమున
మస్తకంబున భూతి మమత ధరించి
ప్రస్తుతింపఁగ దీక్ష పణతికిఁ జేసి
మేను నిక్కించి సమీరసంపుటము

మానక హృత్పద్మ మధ్యంబు నందు
గురుపదంబులు నుండ గురుతుగాఁ జూడు
విరిబోఁణీ! నీమది వికలత లేక
మనసు సహస్రార మధ్యంబు నందు
నునుచుమ యిట్టట్లు నురుకక యుండ
తెలిచియుఁ దెలివని తీరున నున్న
నరగంటి చూపు నాసాగ్రంబునందు
నిలువంగఁ జూడవే నీరజనయన!
వెలి లోనఁ జూడ్కులు వెలిచేసి నడుమ
నలరెడు హంసంబునందు నాత్మయును
నిలిచిన చూడ్కులే నిజమంద్రు బుధులు
చూడ్కులకెల్లను సూత్రంబు నదియె
వీడ్కొన వేవేగ విరిబోఁణీ! నీవు

సప్తధాతువులన్ని సమముగా నిలిపి
గుప్తంబుగానున్న కుండలి లేపి
దళముల నాఱింటఁ దళతళ వెలుఁగఁ
గళలదె చూడవే కమలాయతాక్షి!
అరయ కోణత్రయ మందు నేవేళ
మఱితప్త లోహంబు మాడ్కిగా వెలుఁగు
నదె చూడు బ్రహ్మంబు నని సద్గురుండు
సుదతీలలామకుఁ జూపినఁ జూచి
యానందబాష్పంబు లందంద రాల
మేనఁ బుల్కలు చాల మిక్కిలిగాఁగ
ప్రభురాయనికి మ్రొక్కి పరమ సంతోష
విభవంబుతోడ నావిమలాంగి యపుడు
సొరిదిగా పరుసంబు సోఁకిన లోహ
మరుదంద బంగారమైనట్లు ప్రభువు
కరుణామృతమున నక్కమకు నజ్ఞాన
దురిత భయంబులు దూలినయంత

415. మరియు సద్భక్తులు మమత దీవింపఁ
బరమాత్ముఁ డల్లమప్రభువు పాదములు
మదిలోనఁ దలఁచుచు మానిని యపుడు
సదమలచిత్తయై సరవితో నుండె 202

వ. అప్పుడెటువలెను! 203

## జంపె

అమరవరులావేళ నంబరంబున నుండి
సుమవృష్టి గురిసి రానుదతిపై నపుడు,
ధింధిమనంగను దేవదుందుభులు మ్రోవంగా
వందనంబున విబుధవరులు పొగడఁగను,
నయమొప్ప బసవాది నాథు లందఱు చెలఁగి
జయజయధ్వనులు.....రాజిలుచుండన్ 204

## అక్కమహాదేవి కీర్తి గానము

వ. ఆ సమయంబున గంగాంబమొదలైన యంగనా మణులు శోభనంబాడి
రట యెటువలెను! 205

## శోభనలు

ఏకాక్షర లోలకును ఏకవ్రత పాలకును
ఏకగుణ సుశీలకను ఇంతిమహాదేవికిని ॥ శోభనమే ॥
ద్వివిధేంద్రియభంజనికి ద్వివిధదళార్చిత యంజనికి
ద్వివిధాగమరంజనికి దేవిమహాదేవికిన ॥ శోభనమే ॥

త్రిపురపురోధారికిని త్రిగుణాత్మవిహారికిని
త్రిపురాంతక నారికిని దేవిమహాదేవికిన॥ శోభనమే ॥

చతురానవ వందితకు చతురాగమ పూజితకు
చతురాక్షరసన్నుతకు సతికి మహాదేవికిని ॥ శోభనమే ॥

పంచభూతాధారిణికి పంచపాప సంహారిణికి
పంచాననురాణికిని పరమపావనికిని ॥ శోభనమే ॥

## మంగళహారతులు

పసిండి పళ్లెరములో పంచదళ పద్మమున
పంచరత్న ప్రభలు భాసిల్లగా
విశదముగ పాడెదరు వీణాస్వనంబుచే
శశివదన మహదేవి సరసి చెలంగ
|| జయ మంగళం సదా శుభమంగళం ||

ప్రభుని పట్టెద ననుచుం బంతమున శివుకరణం
బ్రభవింప వసుధలోపల జనించి
విభవంబుతో జైన విభుని నగరము చొచ్చి
సభ సమ్మతింప నానమయమునను
|| జయ మంగళం సదా శుభమంగళం ||

వాని భ్రమియించి నిర్వాణవృత్తిని ఘోర
కాననంబుల ఘన కానలందు (?)
సానువులయందు సరను నల్లమవిభుసి
పూని వెదకినయట్టి పూంబోణికి,
|| జయ మంగళం సదా శుభమంగళం ||

వెదకుచుండెడు వేళ వీరుండల్లమగురుండు
మదిలోనం దెలిసపుడు మమతతోన
సదమలాకృతితోడ సరగ ప్రత్యక్షమై
యుదయార్కు భావమున నుండి యపుడు,
|| జయ మంగళం సదా శుభమంగళం ||

మోదమున శాంభవీ ముద్రోపదేశంబు
ఆదిగా నీకొసంగినటుల యింకను
మేదిని గల జనులాది గాం బొగడంగను
నీ దయను మమ్మేలు నీరజాక్షి,
|| జయ మంగళం సదా శుభమంగళం || 207

వ. అంత నెటువలెను! 208

## జంపె

ఈ రీతిc బ్రభురాయcడిష్టలింగానుభవ
సారంబు నొసcగినను నతిమహాదేవి
అతి శయానందమున నల్లమ ప్రభువునకు
హితమతిని సాష్టాంగ మిడియె నవ్వేళ,
వారిచే దీవెనలు వరుసc గైకొని యపుడు
ధీరతను శ్రీగిరిని జేరి నేమమున,
అచటc [1]గదళీ వన మందు ఘోరతపంబు
ప్రచురముగ శివుcగూర్చి పణcతి తాc జేసెన్,
అంతc గైలాసమున నద్రీంద్రసుత చెలcగి
సంతసంబున శివుని సముఖమున నిలిచి,
ప్రాణేశ! నావిన్నపము నొధరించు మని
యేణోకధరునితో నెలనాగ పలికెన్,
నాదు స్వాత్త్వికకళ నాcడు వసుధకుc బంపి
ఆది యంతం బెఱుcగమైతిమని పిలికెన్,
అనిన శ్రీగౌరి తోననియె భూతేశుండు
విను నేదు సాత్త్విక వివరమంతయును,
అక్కమహాదేవియై యవనిలో జనియించి
చక్కcగా ప్రభువుచే సంతసంబొదవ
ఉపదదేశమంది తా నుత్సాహలీలచే,
నిపుడు శ్రీగిరినున్న దింతిరో! యనిన
అంత శ్రీగౌరి పరమానందమున మొదటి
పంతంబు మాని సంభ్రవ వృత్తి నుండెన్ 209

వ. అంత యేటువలెను! 210

## ఏకతాళము

ఇటువలె గురు డిల భక్తావళిc
పటుగతిc బ్రోచుచుc బ్రౌఢిc జెలంగెన్,
బాలుర వృద్ధులc బ్రౌడుల సద్గుణ

---

1. కదళీవృక్ష మందు

శీలుర నేలుచు లీలఁ జెలంగెన్,
ఇమ్ముగ భోజుం డిమ్మన నెప్పుడు
కొమ్మని వరముల నెమ్మది నొసఁగన్
అష్టభోగములు ఆయుర్వృద్ధియు
ఇష్టభోజునకు ఇరవుగ నొసఁగున్,
ధనము పుత్ర శ్రీవిభవము
ఒనరగ భోజున కొసగెను ప్రభువున్ 211

## కృతికర్త్రి ప్రశంస
## ద్విపద

అది యిట్లు శ్రీకాశికాధీశుపేర
నెనయంగ కుంభకోణేశ్వరుపేర
మమ్మేలు శ్రీశైల మల్లేశుపేర
సమ్మతి కూడలి సంగయపేర
అక్కర శ్రీపాపమాంబాతనూజ
యక్కమల్లాంబయాత్మాబ్జాంతరముల
దేదీప్యమాన దీధితులచే [1]మెరుగు

416 ఆదిగురుం డల్ల మాధీశుపేర
నందివాహను మహానందీశుపేర
అందంబుగా కాళహస్తీశుపేర
పరమధార్మికుఁడైన బసవన్నపేర
స్థిరతరంబుగ సుస్థిరతను బొసంగి
కరుణించు శ్రీభద్రకాళీశుపేర
అంకితంబుగను మహాదేవి చరిత
పొంకమై రచనాభిపూర్ణమై యొప్పు

★

శ్రీమన్మహాకారు శ్రితజనాధారు
సామవేదోద్ధారు సన్నుతాచారు
పరఁగు పరబ్రహ్మ భవ్యవంశమున

---

1. పెరుగు

వరబలోన్నత శాలి వసుమతి యందు
వీరశైవాకారు విలసితాకారు
మేరుధీరుండు జంగమేశుండు పుట్టె
అతనికి సతియగు సతివ పాపాంబ
ప్రతిభచే శ్రీవిశ్వపతివరంబునను
వరవీరభోజుండు వంశమేమనిన,
మరి దక్షిణామూర్తి మహానీయకీర్తి

సిద్ధవిద్యలకెల్ల సిద్ధుండైనట్టి
సిద్ధప్పయన సత్యశీలుండు ఘనుండు
మల్లమ్మ కనకమ్మ మగువ నాగమ్మ
....... రుద్రమ్మ సతుల నల్వురిని
సురవితోం గాంచె నా సప్తసంతాన
సురుదండ లోకహితార్థంబుగాను
ముదముతోద్భుత నంద్యు ముఖ్యశీలుండు
అష్టయోగాది విద్యా ప్రవీణ.......
వ్రతుండు వీరవసంత వసుమతీశునకు
సకియ కామాక్షమ్మ సకియ గర్భమున
ఆమహేశ్వరికరుణ పాపమ కరుణ (?)
కామించి యొసంగిన ఘనవరంబునను
ప్రథమ పుత్రిక బాల పాపాంబ యున్నంగ
నధికతేజంబున నపుడుద్భవింప
సంగీత సాహిత్య సరస లక్షణాల
రంగుమించినయట్టి రమణి తానగుచు
అల భద్రకాళి నాయాత్మలోపలను
పలికించురీతి నేబలికెద ననుచు

అవనిలో యక్షగానావళికెల్ల
రవళి మించిన శిరోరత్నమో యనంగ
మంగళ ప్రదమగు మహదేవి చరిత

యింగిత జ్ఞానియై యాకృతి చేసె;
ఈ కృతిఁ జదివిన నీకృతి విన్న
నీకృతి వ్రాసిన నిష్టార్థ సిద్ధు
లొసఁగు నల్లమరాయఁ డొగి మహాదేవి
యసమాక్షుకరుణచే నవనిలో వెలయు
నెందాఁక నీజగము లెందాఁక శేషుఁ
డెందాఁక హరిహరు లెందా క యజుఁడు
డెందాక సోమార్కు లెందాక సిరులు
నందాక నీ కథ యవనిలో నుజను
